TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 131 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఏప్రిల్ 11, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ మాయం

- అధికారంలోకి రాగానే నయవంచన
- జిత్తులమారి పార్టీలను తిప్పికొట్టాలి
- గాడిదను గుర్రంగా నమ్మించే కుయుక్తులు
- చంద్రముఖిగా వచ్చి రక్తం పీలుస్తాడు
- వలంటీర్లను వద్దంటూనే పదివేలు ఇస్తాడట
- నా పాలన బాగుందనడానికి ఇదే నిదర్శనం
- మంచి జరగాలంటే మీ బిడ్డకే ఓటేయాలి
- పల్నాడు ప్రచారంలో సీఎం జగన్ పిలుపు



**పల్నాడు, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జిత్తులమారి చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయని సీఎం జగన్ మండిపడ్డారు. అందుకే ఇవి కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని.. మనం వేసే ఓటుతో మన తలరాతలు మార్చే ఎన్నికలు అని సీఎం జగన్ ▶ (మిగతా 2వ పేజీలో..)

# భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం

- నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాలొ÷-గన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.

# జగన్‌ను భూస్థాపితం చేస్తేనే పీడవిరగడ



- రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది
- నాకు అనుభవం ఉంది..పవన్‌కు పవర్ ఉంది
- మా జెండాలు వేరైనా జఅఎండా ఒక్కటే
- చీకటి పాలన అంతం కోం ఓట్లు చీకుండా పొత్తు
- తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు

**తణుకు,ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

సీఎం జగన్ పాలనలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని, జగన్‌ని భూస్థాపితం చేసి.. రాష్ట్రంలో చీకట్లను పారదోలుతామని స్పష్టం చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'నాకు అనుభవం ఉంది.. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది.రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే. రాష్టాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే. జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం. చీకటి పాలనను అంతం చేయడానికి ఓట్లు చీలకూడదని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ కు పారిపోతాడు. జగన్ చేతిలో చిప్ప పట్టుకుని ఎక్కడికి ▶ (మిగతా 2వ పేజీలో..)

# గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాల విడుదల

**విజయవాడ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

గ్రూప్- 2 పరీక్ష ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ బుధవారం ప్రకటించింది. ఫలితాలను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. జులై 28న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జరగనుందని తెలిపింది. 1:100 నిష్పత్తిలో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. గత ఏడాది డిసెంబర్ 7న గ్రూప్ -2 నోటిఫికేషన్ జారీ అయింది. ఫిబ్రవరి 25న గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో ఏడు వారాల్లో గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫలితాలీను ఏపీపీఎస్సీ ప్రకటించింది. రాష్ఢ వ్యాప్తంగా 899 పోస్టులకి గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 4,04,037 మంది అభ్యర్థులు గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్షలు రాయగా 92 వేల మంది క్వాలిఫై అయ్యారు. త్వరలోనే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఫలితాలను కూడా ఏపీపీఎస్సీ ప్రకటించనుంది.

ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

# టెట్ దరఖాస్తులు 20వరకు పొడిగింపు

**హైదరాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

టీఎస్ టెట్-2024కు దరఖాస్తు చేయలేకపోయినవారికి తెలంగాణ విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. టెట్ అప్లికేషన్ దరఖాస్తు సమర్పణ గడువును ఏప్రిల్ 20 వరకు పొడగిస్తున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 11 నుంచి 20 వరకు అభ్యర్థులకు ఎడిట్ అప్షన్ ఇస్తున్నట్టుగా పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సర్క్యులర్ జారీ చేశారు. మార్చి 22న ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 10 అప్లికేషన్లకు గడువు ముగియాల్సి ఉంది. మార్చి 27న మొదలైన అప్లికేషన్లు బుధవారంతో ముగియాల్సి ఉంది. చివరి రోజున అప్లికేషన్లు కూడా ఎక్కువగా రావొచ్చని అంచనాలు వేశారు. అభ్యర్థి తాకిడి ఎక్కువగా ఉండొచ్చని భావించారు. అయితే గడువు పొడగిస్తున్నట్లు తెలంగాణ విద్యాశాఖ ప్రకటించడంతో ఇప్పటికే ఆలస్యమైన అభ్యర్థులు ఊపిరిపీల్చుకున్నారు. అభ్యర్థులు తెలంగాణ గవర్నమెంట్ ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా షెడ్యూల్ ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫలితాలు జూన్ 12న వెలువడనున్నాయి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జగన్‌ను భూస్థాపితం చేస్తేనే పీడవిరగడ

(మొదటి పేజీ తరువాయి)









పోతాడో అప్పుడే చెప్పను.. పవన్ కళ్యాణ్, నేను చేసి చూపిస్తాం. 2014 నుంచి 2019వరకు ఏం జరిగిందో అర్థం చేసుకోండి. ఇప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకోండి. ఎన్నికల్లో గెలవడానికి జగన్ ముద్దులు పెట్టారు. హగ్గులిచ్చారు. ఇప్పుడు పిడి గుద్దులు కురిపిస్తున్నారు. ఏపీలోని ప్రతి పౌరుడిని అడుగుతున్నా. అభివృద్ధి కావాలా? సంక్షోభం కావాలా.. నిర్ణయించుకోండి.దగా పథకాలు కావాలా, దోపిడి లేని పథకాలు కావాలో మహిళలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్న పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతులకు కనీసం గోనెసంచులు ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ÷లుపై మొదటి సంతకం పెడతాం. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక నాయకుడు జగన్. జగన్ అయిదేళ్ల పాలనలో అప్పులు పెరిగాయి. ఏ ఒక్కరూ బాగుపడలేదన్నారు. ఒక్క జగన్ మాత్రం బాగుపడ్డారు. అధికారం అంటే దోచుకోవడమేనని జగన్ అనుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టే నేను, పవన్ కళ్యాణ్ స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాం. అయిదేళ్ల పాలనలో మమ్మల్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసు. వచ్చేనెల 13వ తేదీన మీరు ఇచ్చే తీర్పుతో తాడేపల్లిలో ఉన్న జగన్ కోట బద్ధలవ్వాలి. ఎన్నికల ముందు ఆయన ఎవరినైనా కలిశాడా. పరదాల చాటునే వెళ్ళారు. జగన్ వస్తున్నాడంటే పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. నేను వస్తున్నానంటే, పారిశ్రామిక వేత్తలు తరలివస్తారు' అని బాబు అన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి తణుకు సభలో బాబు మాట్లాడారు. 'వాలంటీర్లు కంగారు పడవద్దు.. వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది. రాజీనామాలు చేయవద్దు. మీకు అండగా ఉంటాం.అవసరమయితే పది వేలు కాదు, లక్ష రూపాయలు సంపాదించే మార్గం చూపిస్తా. కారుమూరి రూ.840 కోట్ల టీడీఆర్ బాండ్ల పేరుతో దోచుకున్నారు. తణుకులో జనసేన కార్యకర్తలపై దాడి చేశారు. అదే పవన్ కళ్యాణ్ కన్నెర్ర చేస్తే, ఆయన ఎక్కడ ఉంటారో తెలీదు. ధాన్యం తడిసిపోయిందని రైతులు అంటే వారిని బూతులు తిడతారు. అలాంటి మంత్రికి రైతులు బుద్ధి చెప్పాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ మాయం





(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. గత 58 నెలలుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను భరోసా అని అన్నారు. ఇది జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని.. ప్రజలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ఇందులో జగన్ పేదల పక్షపాతి అని అన్నారు. కాబట్టి, కుటుంబంలోని ప్రతి ఓటు వైఎస్ఆర్ సీపీకి వేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒకరు లోతైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జగన్ కు ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుందని.. చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ మంచి, పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల సమీపంలో అయ్యప్ప నగర్‌లో వైఎస్ఆర్ సీపీ మేమంతా సిద్ధం పేరుతో భారీ సభ నిర్వహించారు. చంద్రబాబు అంటేనే ఎన్నికల ముందు గంగ. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. లకలక అంటూ పేదల రక్తాన్ని తాగే చంద్రముఖి. చంద్రబాబు గురించి ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారం చూద్దాం. వీరు ఎంత ప్రమాదకారి అంటే.. వీరు చంద్రబాబుతో కూడబలుక్కొని ఒక గాడిదను తీసుకొస్తారు. ఆ గాడిదను గుర్రం అంటూ పదే పదే ఊదరగొడతారు. వీరి మోసపు రాజకీయాలు గత 30 ఏళు ్లగా చేసుకుంటూ వస్తూ ఉన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని వీరు భ్రమ కల్పిస్తారు. 2014కు ముందు ఇవే చెప్పారు. చంద్రబాబు అధికారం లోకి ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఇంత సుదీర్ఘ సమయంలో మీ ఇంట్లో, చుట్టుపక్కల ఎవరికైనా గవర్నమెంట్ జాబు వచ్చిందా? మీ బిడ్డ జగన్ వచ్చాక ఏకంగా మీ గ్రామాల్లోనే సచివాలయాలు నిర్మించి అందులో లక్షా 30 వేల ఉద్యోగాలు నియామకం చేశాం. వారిలో నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు 80 శాతం మంది పని చేస్తున్నారని జగన్ అన్నారు. మీ బిడ్డ అధికారంలోకి వచ్చాక ఒక్క వైద్య రంగంలోనే 54 వేల పోస్టులు భర్తీ చేశాడు. గతంలో ఇదే కాలంలో చంద్రబాబు కేవలం 32 వేల ఉద్యోగాలను మాత్రమే నియామకం చేశారు. మరి జాబు కావాలంటే చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారా?. చంద్రబాబు హయాంలో ఒకరికైనా మంచి జరిగిందా?. జాబు రావాలంటే ఎవరు కావాలి?. జాబు రావాలంటే ఫ్యాను రావాలా.. లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా?. అధికారంలోకి రాగానే 2 లక్షల 31 ఉద్యోగాలు భర్తీ చేశాం. పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. గతంలో రైతుకు ఏమీ చేయని చంద్రబాబు.. ఇప్పుడు మేలు చేస్తాడట. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రొగ్రెస్ రిపోర్ట్. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబే. 'కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పగటిపూట 12 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానన్నాడు.. విడిపించాడా? ల్గ÷తులకు సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టేశాడు.. మనం వచ్చాక రైతన్నకు తోడుగా ఉన్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతున్నకు తోడుగా ఉన్నాం. రైతన్నకు చంద్రబాబు చేసిందేమీ లేదని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది రైతు భరోసా ద్వారా రూ. 13,500 ఇచ్చాం. పగటిపూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పాం రూ.64 వేల కోట్లతో ధాన్యం సేకరణ చేపట్టాం. ఏ సీజన్‌లోని ఇన్‌ఫుట్ సబ్సిడీని ఆ సీజన్‌లోనే ఇస్తున్నాం. సున్నా వడ్డీకే రుణాలిచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం అని సీఎం జగన్ వివరించారు. వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయి. వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అంటున్నాడు. ఇలాగైనా జగన్ పాలన బావుందని చంద్రబాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది. తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఊసరవెల్లిను మించి రంగులు మారుస్తున్న చంద్రబాబును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎండగట్టారు. ఇలాగైనా జగన్ పాలన బావుందని బాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు మీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది?. ప్రజలు తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. దోచుకోవడం, దోచుకున్నది దాచుకోవడం బాబు మనస్తత్వం. అవ్వాతాలకు ఇంటి వద్దే అందాల్సిన పెన్షన్ ఆపారు. నిమ్మగడ్డ రమేష్‌తో ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించారు. అవ్వాతాతలను ఇబ్బంది పడేలా చేశారు' సీఎం జగన్ ధ్వజమెత్తారు.

# వైకాపాకు దుర్గగుడి చైర్మన్ పైలా రాజీనామా

- త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడి

**విజయవాడ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకుల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజా దుర్గగుడి పాలక మండలి చైర్మన్ పైలా సోమి నాయుడు జగన్ పార్టీకి రాజీనామా చేశారు. రాజకీయాల్లోనే ఉంటా.. రాజకీయాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే ఏ పార్టీ ద్వారా ప్రజలకు సేవలందిస్తానని.. తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానని సోమి నాయుడు వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉంటూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడుగా కాంగ్రెస్ పార్టీలో పని చేశానని తెలిపారు. ఆ క్రమంలో గతంలో పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ ఆశించానని.. కానీ తనకు సీటు ఇవ్వలేదన్నారు. అయితే 2009 అసెంబ్లీ ఎన్నికల్లో మల్లికా బేగంకు అసెంబ్లీ సీట్ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పారు. దీంతో 2017లో రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తనను నియమించారన్నారు. అలాగే 2018లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారని చెప్పారు. అనంతరం 2020లో దుర్గ గుడి పాలక మండలి చైర్మన్‌గా తనను నియమించారన్నారు. అనంతరం దుర్గ గుడి పాలక మండలి చైర్మన్‌గా తనను కొనసాగించాలని పార్టీ పెద్దలను కలిసి కోరానని.. అయితే మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు అందుకు సహకరించ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల సామాజిక వర్గానికి చెందిన తాను.. రాజకీయాల్లో ఉంటూ నా సేవలను అందరికీ అందించానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అయినా వైయస్ఆర్ సీపీ మాత్రం తనకు టికెట్ కేటాయించలేదన్నారు. మరోవైపు విజయవాడ లోక్‌సభ వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన కేశినేని నాని నుంచి ఇంత వరకు తనకు పిలుపు రాలేదన్నారు. అదీకాక వైయస్ఆర్ సీపీలో తనకు జరిగిన అన్యాయాలు, అవమానాలకు తన మనస్సు చాలా బాధపడిందని.. అందుకే ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

## కొప్పులకు సింగరేణిలో నిరసన సెగ

**పెద్దపల్లి, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు నిరసన సెగ తగిలింది. రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని 1వ బొగ్గు గనిపై ఎన్నికల ప్రచారానికి వెళ్లారు కొప్పుల. కార్మికులను కలిసి ఓట్లు అడిగేందుకు వెళ్లిన కొప్పులను సమస్యలపై నిలదీశారు మహిళా కార్మికులు.సింగరేణిలో మహిళా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఎలా ఓట్లు అడిగేందుకు వచ్చారని నిలదీశారు. దీంతో అక్కడి నుంచి వెనుదిరిగారు కొప్పుల ఈశ్వర్. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీ కృష్ణ పోటీ చేస్తున్నారు. బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.

# వైసిపి పాలనలో అవినీతి రాజ్యం

- కారుమూరి అడ్డూ అదుపులేని దోపిడీ
- దోచుకున్న సొమ్ముతో హైదరాబాద్‌లో పరిశ్రమలు
- తణుకు ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్ విమర్శలు

**తణుకు, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

వైసీపీ పాలనలో తణుకు అవినీతి నేలగా మారిపోయిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఘాటు విమర్శలు చేశారు. స్థానిక మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. అవినీతి సొమ్మును మంత్రి హైదరాబాద్ తరలించాడని,బాలానగర్‌లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పంటకు మొలకలు వస్తున్నాయని రైతులు చెబితే మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చిన్నచూపు చూశారని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. దేశానికి అన్నం పెట్టే రైతును మంత్రి ఏడిపించారని గుర్తుచేశారు. ఆ మంత్రి కుమారుడు ఎన్నికల బరిలో ఉన్నారని, అతనికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ మంత్రుల తీరు సరిగా లేదని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు గురించి అడిగితే ఇరిగేషన్ మంత్రి డ్యాన్సులు చేస్తాడని.. బూతులు తిట్టే మరో మంత్రి ఉన్నాడని మండిపడ్డారు. మంత్రులు బాధ్యత మరిచారని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్ పాలనకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో కొన్ని త్యాగాలు చేశామని పవన్ కళ్యాణ్ వివరించారు. టికెట్ల కేటాయింపులో త్యాగాలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అనకాపల్లి నుంచి అన్నయ్య నాగబాబు పోటీ చేయాల్సి ఉందన్నారు. పొత్తు వల్ల టికెట్ త్యాగం చేయాల్సి వచ్చిందని వివరించారు. సీఎం జగన్ క్లాస్ వార్ అంటున్నారు.. క్లాస్ వార్ అంటే.. డబ్బున్న వారు పేదవారిని దోచుకోవడమా..? అని పవన్ కళ్యాణ్ అడిగారు. మధ్య తరగతి వారు, పేదల సమస్యలు తనకు తెలుసు అని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉద్యోగుల సీపీఎస్ సమస్య పరిష్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపు పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

## ఎన్నికలయ్యాక బిఆర్ఎస్‌తో రేవంత్ మిలాఖత్

**హైదరాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబోతున్నాయని అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్‌తో చేతులు కలుపుతారంటూ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలసి సొంత దుకాణం పెట్టుకోవటానికి రేవంత్ రెడీగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । ఏప్రిల్ । 11 । 2024



# కోట్ల హరి చక్రపాణి రెడ్డి వైసీపీలో చేరిక...ముహూర్తం ఫిక్స్

**దేవనకొండ, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలో కోట్ల హరి చక్రపాణి రెడ్డి రాజకీయంగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని బలమైన క్యాడర్ ను మండలంలో తయారు చేసుకున్నారు. అందులో భాగంగానే దేవనకొండ మండలంలో జడ్పిటిసిగా గెలుపొందిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయాలకు కొంతకాలంగా దూరంగా ఉంటున్న కోట్ల హరి చక్రపాణి రెడ్డి కూడ రాజకీయ రంగ ప్రవేశం చేసేందుకు ఆసక్తి చూపడం ప్రాధాన్యత నెలకొంది. ఎన్నికలకు కేవలం 30 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ సమయంలో కోట్ల హరిచక్రపాణి రెడ్డి తన రాజకీయ భవిష్యత్ కోసం వైసిపి ముఖ్య నేతలతో చర్చలు సాగిస్తున్నారు. చర్చలు కూడా సఫలం అయినట్టు సమాచారం. అందులో భాగంగానే కోట్ల హరి చక్రపాణి రెడ్డి త్వరలో వైసిపి లోకి వస్తున్నట్లు తెలుస్తుంది. 1996 లో కాంగ్రెస్ పార్టీ నుంచి డోన్ నియోజకవర్గం లో పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2006 వ సంవత్సరంలో జడ్పిటిసి ఎన్నికలు జరగగా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు పై 3400 ఓట్ల తో కోట్ల హరిచక్రపాణి రెడ్డి జడ్పిటిసిగా భారీ విజయం సాధించారు. ఇక్కడే తెలుస్తుంది కోట్ల హరికి దేవనకొండ మండలంలో బలమైన పట్టు ఉందని. దేవనకొండ మండలం జడ్పిటిసిగా కోట్లహరి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేవారు. అప్పటినుంచి ఇప్పటివరకు కార్యకర్తలను దూరం చేసుకోకుండ కాపాడుకుంటూనే ఉన్నారు. ప్రతి కార్యకర్త ఇంట్లో ఏ చిన్న కార్యక్రమం జరిగిన కోట్ల హరి కుటుంబ సమేతంగా హాజరై వారి యోగక్షేమాలు తెలుసుకునేవారు. 2010 మధ్య సంవత్సర కాలంలో జగన్ తో పాటు ఉంటూ 2011 లో జగన్ స్థాపించిన వైసిపి పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కోట్ల హరి చక్రపాణి రెడ్డి నిత్యం కృషి చేశారు.ఆలూరు నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించి ఓదార్పు యాత్ర, మహానేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల ఏర్పాటు చేయడానికి ఎంతో కృషి చేశారు. వైసిపి పార్టీ నుంచి 2014 సంవత్సరంలో ఆలూరు నియోజకవర్గం నుంచి సీటు ఆశించిన కోట్ల హరి కి పత్తికొండ నియోజకవర్గం కి జగన్ సీటు జగన్ కన్ఫర్మ్ చేశారు. జగన్ మాట తప్పకుండా పత్తికొండ నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించారు. గడిచిన కొద్ది రోజులలోనే అక్కడ కూడా బలమైన క్యాడర్ ను తయారు చేసుకున్నారు.2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గం వైసిపి పార్టీ నుంచి కోట్ల హరి పోటీ చేశారు. గెలుపుకి ముందు వరుసలో ఉన్న కోట్ల హరి చివరికి కేవలం 2000 ఓట్ల తేడాతో ఓటమి చూడాల్సి వచ్చింది. ఈ ఓటమి కి కుటుంబ సభ్యులే కారణమని ఒక ఆరోపణ కూడా ఉంది.అన్నా, వదినల కోసం ఎన్నో త్యాగాలు చేసిన కోట్ల హరిచక్రపాణి రెడ్డి నీ రాజకీయంగా ఆర్థికంగా దెబ్బతీశారని కోట్ల హరి ఆభిమానులు చర్చించుకుంటున్నారు. ఆ తర్వాత నుంచి కోట్ల హరి వ్యవసాయ పనులు చేసుకుంటూ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ప్రస్తుతం రాజకీయంగా కోట్ల హరి కి పట్టు ఉన్న నియోజకవర్గాల్లో అభిమానులను, కార్యకర్తలను దూరం చేసుకోకూడదని వారిలో నూతన ఉత్సాహాన్ని నింపాలని కోట్ల హరి భావిస్తున్నట్లు సమాచారం.కష్టం వస్తే కష్టాలు తీర్చే నాయకుడిగా కోట్ల హరి ఉంటారని అభిమానులు, కార్యకర్తలు నమ్మకంగా ఉన్నారు.ఇందులో భాగంగానే వైసిపి రాష్ట్ర ముఖ్య నేతలతో చర్చలు జరిపినట్లు తెలుస్తుంది.ఆలూరు, డోన్ , పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాల్లో కోట్ల హరిచక్రపాణి రెడ్డికి బలమైన కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు ఎక్కువగా ఉన్నారు. కోట్ల హరి చక్రపాణి రెడ్డి వైసీపీలోకి చేరితే ఈ 4 నియోజకవర్గలలో వైసిపికి ఎక్కువ బలం చేకూరే అవకాశాలు ఉన్నాయి. కోట్ల హరి ఈ 4 నియోజకవర్గల్లో వైసీపీ నుంచి ప్రచారం నిర్వహిస్తే వైసిపికి భారీ మెజార్టీ వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కోట్ల హరి చక్రపాణి రెడ్డి వైసీపీలో ముఖ్య నేతగా కర్నూలు జిల్లాలో చక్రం తిప్పే అవకాశాలు ఉన్నాయి. ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు కోట్ల హరిచక్రపాణి రెడ్డికి అప్పగిస్తున్నట్లు తెలుస్తుంది.ఈనెల 12వ తేదీన శుక్రవారం వైసీపీలోకి తాడేపల్లి లో అధినేత జగన్ సమక్షంలో చేరటానికి ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు కోట్ల హరి వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం. వైసిపి అధికారంలోకి వస్తే జగన్ మోహన్ రెడ్డి కోట్ల హరి చక్రపాణి రెడ్డికి భవిష్యత్తులో మంచి పదవులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

**పత్తికొండ, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**





పత్తికొండ పట్టణంలోని బిస్మిల్లా షాది ఖానా నందు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.అనంతర విందు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఇఫ్తార్ విందులతో ఆత్మీయత, సహృద్భావాలు నెలకొంటాయని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మండల వైసీపీ నాయకులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా గిడ్డ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవం





**కోడుమూరు, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

కోడుమూరు నియోజకవర్గం వెంకటగిరి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం గిడ్డ ఆంజనేయ స్వామి ప్రబోస్తవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం సతీష్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆంజనేయ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ రాముడు, డీలర్ రామయ్య, గ్రామ ప్రజలు ,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్పరి మండలంలో పెద్ద పిడకల సమరానికి సిద్ధం

**ఆస్పరి, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**



ఆస్పరి మండలం కైరుప్పలలో వెలసిన వీరభద్ర స్వామి, కాళికాదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం పెద్ద పిడకల సమరానికి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు నెరవేరితే భక్తులు నగలు, పట్టు వస్త్రాలు, కానుకలు, సమర్పించడం సర్వసాధారణమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీకాంత్, ధను, భాస్కర్, చందు, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్రాష్ట్రస్థాయి పాలబండ బండలాగుడు పోటీలు



**కల్లూరు, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉగాది పండుగను పురస్కరించుకొని కల్లూరు మండలం రేమడూరులో గురువారం అంతర్రాష్ట్ర స్థాయి పాలబండ బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు వరుసగా మొదటి బహుమతి రూ. 50,000 వేలు, రూ.40,000 , రూ.30,000, రూ.25,000, రూ.20,000 చొప్పున దాతల సహాయంతో బహుమతులు ప్రధానం చేస్తామని వారు తెలియజేశారు.

## కెసిఆర్ కాలు బయటపెట్టగానే కాంగ్రెస్‌లో గుబులు

**సూర్యాపేట, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎండిన పొలాలను పరిశీలించేందుకు ఒక్క రోజు బయటకు వస్తేనే కాంగ్రెస్ నాయకుల లాగులు తడిసిపోయాయని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్‌కు ఎక్కడ ఆదరణ వస్తుందోననే భయంతో కాళేశ్వరంపై కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. నేతలు ఒకర్ని మించి ఒకరు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఖబడ్దార్.. కేసీఆర్ జోలికి వస్తే బొంద పెడుతాం. కేసీఆర్‌ను ఒక్క మాట అన్న సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. సూర్యాపేటలో నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డికి పాలన చేయడం చేతకాక.. అక్రమ కేసులతో ప్రతిపక్షాలను వేధింపులకు గురి చేస్తున్నారు. సాగర్ డెడ్ స్టోరేజ్‌లో కూడా ఆయకట్టుకు కేసీఆర్ నీళ్లు ఇచ్చి పంటలను కాపాడిన ఘనత కేసీఆర్‌ది అని తెలిపారు. ఇప్పుడేమో వ్యతిరేక మీడియా కేసీఆర్‌పై విషం చిమ్ముతున్నది. కాళేశ్వరంలో మూడు పిల్లర్లు కుంగితే కేసీఆర్ తప్పు ఎలా అవుతుంది..? ఇప్పటికీ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు లిఫ్ట్ చేసి సాగుకు అందించొచ్చు. కేసీఆర్ సూర్యాపేటలో ఎండిపోయిన పంటలను పరిశీలించగానే, కాంగ్రెస్ నేతల లాగులు తడిసిపోయాయి. వెంటనే కాళేశ్వరం బాహుబలి మోటార్లు అన్ చేసి నీళ్లు ఇచ్చారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. రుణమాఫీ చేయకుండా అన్నదాతలను నట్టేట ముంచారని మండిపడ్డారు. ఇందుకేనా మీకు ప్రజలు ఓట్లు వేసింది.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి.

## జిల్లా కారాగారమును మరియు మహిళా కారాగారమును సందర్శించిన సి హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు





**కర్నూలు, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

బుధవారం రోజున జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజనాల సంస్థ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్.మనోహరు, మహిళా కారాగారమును, పంచలింగాల గ్రామం నందు గల జిల్లా కారాగారమును సందర్శించారు. అక్కడ ఉన్నటువంటి ఖైదీల వివరాలను సంబందిత జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు మరియు వారికి అందించే భోజన సదుపాయాలను స్వయంగా పరిశీలించి, పర్యవేక్షణ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలతో మాట్లాడటానికి వచ్చే వారికి మాట్లాడే సదుపాయాన్ని పరిశీలించారు. అనంతరం ఖైదీల హాజరు పట్టికను పరిశీలించి, ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే జిల్లా న్యాయ సేవధికారసంస్థ ను ఆశ్రయించాలని చెప్పారు. వంటగదులు, జైలు గదులను పరిశీలించి సిబ్బందికి పలు సూచలను ఇచ్చారు. ఉన్నత న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ సిస్టమ్ ద్వారా అందిస్తున్న మెరుగైన ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కర్నూల్ జిల్లా న్యాయ సేవధికారసంస్థ కార్యదర్శి సి హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజనాల సంస్థ అధ్యక్షుడు ఎం వెంకట హరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, యస్ మనోహరు, జిల్లా సూపరింటెండెంట్ ఘనే నాయక్, న్యాయవాదులు ఎం.ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, పారా లీగల్ వాలంటీర్ జూనైద్, స్టూడెంట్, శ్రీ ప్రసూన లా కాలేజీ, కర్నూలు వారు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుకు చివరి తేది ఏప్రిల్ 13

**జిల్లా కలెక్టర్ డా జి.సృజన**



**కర్నూలు, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎసెన్షియల్ సర్వీసెస్ లో ఉన్న ఉద్యోగులందరూ సంబంధిత నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో, నగరపాలక సంస్థ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటర్లలో పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఏప్రిల్ 13 చివరి తేది అని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఎన్నికల అంశం, ఉపాధి పనుల పై రిటర్నింగ్ అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు,తహశీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయాల్లో, కర్నూలు, ఆదోని ఎమ్మిగనూరు నగరపాలక సంస్థ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ను ఏర్పాటు చేయించాలని సంబంధిత కౌంటర్లలో తహసిల్దార్ కార్యాలయంలో అయితే తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించిన సిబ్బంది, డిఆర్డిఎ సిబ్బంది ఉండి దరఖాస్తులను తీసుకోవాలని వచ్చిన దరఖాస్తుల డేటాను వెంటనే ఎంట్రీ చేయాలని ఆ విధంగా చేయడంతో డూప్లికేషన్ ఎంట్రీ ఉండదని ఆ విధంగా చేయాలని డిఆర్డిఎ పిడి ని కలెక్టర్ ఆదేశించారు . జిల్లాలో ఉండే 8 నియోజకవర్గాలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ కొరకు వచ్చిన దరఖాస్తులైతే ఇక్కడే డిస్ట్రిబ్యూట్ అవుతాయని, అలా కాకుండా ఇతర జిల్లా, రాష్ట్రాలకు సంబంధించిన దరఖాస్తులు పోస్టల్ బ్యాలెట్ కౌంటర్లలో వచ్చినట్లయితే డిఆర్డిఎ పిడి కి పంపించాలని, తద్వారా మేము వాటిని ఇతర జిల్లాలు లేదా రాష్ట్రాలకు తదనుగుణంగా పంపుతామన్నారు. హాండ్సాన్ ట్రైనింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారు? రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కి కౌంటర్ ఓపెన్ చేశారా? ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులు, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల డిస్పోస్ గురించి సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. ఈరోజు 2 సెషన్లో శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని, ఈవిఎం యూనిట్ లు ఉన్న వాటిలో టేబుల్స్ ను ఏర్పాటు చేసి 17 ఏ, 17 సి నివేదికలతో పాటు, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్ ల మీద కూడా హ్యాండ్సన్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నామని, అటెండెన్స్ వివరాలను కూడా సాయంత్రానికి పంపిస్తామని, పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ కూడా ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులను, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన డిస్పోస్ చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామని సంబంధిత రిటర్నింగ్ అధికారులు కలెక్టర్ కి వివరించారు. ఎన్నికలకు సంబంధించి 7 రోజులు దాటిన దరఖాస్తులు సుమారుగా 3, 020 దరఖాస్తులు ఉన్నాయని అందులో కర్నూలు 515, పాణ్యం 400, మంత్రాలయం 674, ఆలూరు 512, పత్తికొండ 496, ఆదోని 346, ఎమ్మిగనూరు 250, కోడుమూరు 119 ఉన్నాయని ముఖ్యంగా 7 రోజులు దాటి పెండింగ్లో ఉన్న దరఖాస్తులు మంత్రాలయంలో 674 ఉంటే వారు నిన్న కేవలం 42 దరఖాస్తులను మాత్రమే డిస్పోస్ చేయడం ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు?? అదే విధంగా నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ లో 19 దరఖాస్తులు పెండింగ్ లో ఉంటే కర్నూలు 8, ఎమ్మిగనూరు 7, ఆదోని 2, ఆలూరు 1, పాణ్యం 1 పెండింగ్ లో ఉన్నాయని, ఫార్మ్ డిస్పోసల్ అంశం గురించి పదే పదే చెప్పించుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు.. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వారం రోజుల తర్వాత స్టాటిక్ సర్విలియన్స్ టీమ్ యాక్టివ్ లోకి రావడం జరుగుతుందని, సంబంధిత టీములను ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయాన్ని పోలీస్ వారితో కో ఆర్డినేట్ చేసుకొని చెక్ పాయింట్లను నియోజకవర్గాల వారీగా గుర్తించాలని, అవి డైనమిక్‌గా కూడా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.. ఉపాధి హామీ పనులకు సంబంధించి సోమవారం నాటికి కూడా 13 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించలేదని అందులో క్రిష్ణగిరి, కౌతాళం లాంటి మండలాలు ఉన్నాయని, మరల ఇదేవిధంగా పునరావృతం అయితే సంబంధిత మండలాల అధికారుల మీద చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు.. టెలికాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి మండలంలో రోజుకు 5వేల మందికి తగ్గకుండా పనులు కల్పించండి

- **వచ్చే సోమవారం నాటికి వంద శాతం అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభం కావాలి**
- **ఎస్సీ, ఎస్టీలకు పనుల కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వాలి**
- **జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రతి మండలంలో రోజుకు 5వేల మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు కల్పించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఉపాధి హామీ పనులపై మండల స్థాయి సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో రోజుకు ఐదు వేల మందికి తగ్గకుండా పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ సగటు వేతనము 300 రూపాయల వరకు ఉండగా మన జిల్లాలో 281 వరకు సాధించగలిగామని, కానీ హొలగుంద మండలంలో 232 వరకు మాత్రమే సాధించారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే పత్తికొండ మండలం కూడా ఇందులో వెనుకబడి ఉందన్నారు.. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పనులు కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మిగనూరు, పెద్దకడుబూరు, కృష్ణగిరి, దేవనకొండ, వెల్దుర్తి మండలాల్లో ఎస్సీ, ఎస్టీలకు చాలా తక్కువ శాతం వారికి పనులు కల్పించారని, ఈ పథకం అమలు చేస్తున్నది వారి కోసమే అనే అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో వచ్చే సోమవారం నాటికి వంద శాతం పనులు ప్రారంభం కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉదయం.6గం.లకే పనులు ప్రారంభించి ఉ.10:30 గం.ల లోపు ఎండ రాకముందే వెళ్లిపోయేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట ఓఆర్ఎస్, అవసమైతే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.. అలాగే షేడ్స్, త్రాగు నీరు ఏర్పాటు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. డిసిల్టింగ్ పనులను తగ్గించి నీటి పొదుపు ట్యాంక్స్, ప్లాంటేషన్, ఫార్మ్ పాండ్స్, అమృత్ సరోవర్ ట్యాంకులతో పాటు అసెట్ క్రియేట్ చేసి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. త్రాగు నీటికి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్, డ్వామా కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని నీటి సరఫరాలో ఎటువంటి జాప్యం ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీలు అస్తిత్వ పోరాటాలకు సిద్ధం కావాలి

- **బిజెపి మళ్లీ గెలిస్తే అణగారిన వర్గాలకు చోటు ఉండదు**
- **లంబాడి పోరాటహక్కుల సంఘం నేత**

**హన్మకొండ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

లంబాడీలు అస్తిత్వ పోరాటాలకు సిద్ధం అవ్వాలని, లంబాడి జాతిలో అనేకమంది విప్లవ వీరులు పుట్టారని అనేక విప్లవాలకు పుట్టినిల్లుగా లంబాడి తండాలు నిలిచాయని ప్రొఫెసర్ డాక్టర్ జిలకర శ్రీనివాస్ తెలిపారు.. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం సాయుధ పోరాటాన్ని నడిపిన నాయకులలో దొరలను తరిమికొట్టిన వీరుడు లంబాడి బిడ్డ టాను నాయక్ అని తెలియపరిచారు.. టాను నాయక్ స్ఫూర్తితో లంబాడీలు మరో పోరాటానికి సిద్ధమవ్వాలని అన్నారు.. లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర మొదటి ప్లీనరీ సమావేశాలు గుగులోతు భీమా నాయక ఆధ్వర్యంలో స్థానిక హనుమకొండ పట్టణంలోని గిరిజన భవన్ లో అత్యంత ఉత్సాహంగా అజ్మీర వెంకట్ నాయక్,సురేష్ నాయక్ అధ్యక్షతన కొనసాగింది... ప్లీనరీ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ జిలకర శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపకపోతే మనలాంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డలు వాళ్ల ఇంట్లో బానిసలుగా బతికే రోజులు వస్తాయని తెలిపారు...మరోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తారని తద్వారం మనుధర్మ శాస్త్రం అమలు చేసి చాతూర్వర్ణ వ్యవస్థను తీసుకొచ్చి కింది కులాలను పై కులాల వారు పాలించే రోజులు వస్తాయని తెలిపారు.. తద్వారా మన అస్తిత్వాన్ని కోల్పోయి వారి కింద బానిసగా బతికే ప్రమాదం ఉందని అన్నారు.. అందుకోసమే లంబాడిలు అస్తిత్వ పోరాటాలకు సిద్ధంగా అవ్వాలని తెలిపారు ... ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత కీలకమని ఆ ఓటుతోనే పాలకులకు బుద్ధి చెప్పాలని అన్నారు... గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ లంబాడీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొచ్చింది కేవలం లంబాడిలే అని కానీ లంబాడీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని భీమా నాయక్ అన్నారు.. తక్షణమే లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు...అనంతరం రాష్ట్ర నూతన కమిటీని జిలకర శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా గుగులోతు బీమా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా హనుమకొండ నుండి అజ్మీరా వెంకట్ నాయక్ ను ఎన్నుకున్నారు. . 22 మందితో రాష్ట్ర కార్యవర్గాన్ని వివిధ జిల్లాల ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఆమోదించారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచుతూ కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలి... రాష్ట్రంలో లంబాడి వర్గానికి తక్షణమే కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి కేటాయించాలి.. తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి, తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలి.. సాగులో ఉన్న అటవీ భూములకు అన్నింటికీ పూర్తి పట్టా హక్కులు ఇవ్వాలి... లంబాడి భాషకు లిపిని గుర్తించి రాజ్యాంగం లో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి... లంబడి సంస్కృతిలో భాగంగా తీజ్ ,సేవలాల్ మహారాష్ పండుగలకు పూర్తి సెలవు దినంగా ప్రకటించాలి. గిరిజన ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి...ఆశ్రమ గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.. ఏజెన్సీలో 1/70, పీసా చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి.. జీవో నెంబర్ 46ను రద్దు చేసి నష్టపోయిన పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో జాతీయ నాయకులు జై సింగ్ రాథోడ్,భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వీరన్న నాయక్, ఎన్ఐటి పరిశోధక విద్యార్థి ఆంగోత్ లోక్ నాయక్, ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్, ఎల్ హెచ్ పీస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు ఉష బాయి,స్వప్న బాయి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్,తెలంగాణ శ్రీనివాస్ నాయక్,పాపవత్ గోపి నాయక్,గిరి నాయక్,బాలు నాయక్, శివ వర్మ నాయక్,ప్రవీణ్ నాయక్,రాందాస్ నాయక్,సుధాకర్ నాయక్,నవీన్ నాయక్ 33 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి, ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- **తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి**
- **ప్రజలకు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన విజ్ఞప్తి**

**కర్నూలు, ఏప్రిల్ 10 (పీపుల్స్ మోటివేషన్):-**



రానున్న కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్న నేపథ్యంలో వడదెబ్బపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశిస్తూ, అదే విధంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వడగాల్పుల తీవ్రత తగ్గింపు చర్యలపై జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో వీచే వడగాలులపై ప్రజలు జాగ్రత్తగా ఉండేలా వారికి అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.. ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు..ఏప్రిల్ లోనే 46, 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది..వచ్చే నెలల్లో 50 డిగ్రీ లకు చేరే అవకాశం ఉన్నందున ప్రజలు మ.12గం.ల నుండి మ.4 గం.ల వరకు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటికి రాకుండా ఇళ్లలోనే ఉండేలా చూడాలన్నారు.. వేసవిలో త్రాగు నీటి సరఫరా ముఖ్యమని, ఎక్కడైనా తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.. నీటి సరఫరా చేయలేని పరిస్థితుల్లో నీటిని రవాణా చేసేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.. అనుమతులు లేవని, తాగునీటి సరఫరాలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు.. అనుమతులు వెంటనే ఇస్తామని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గ్రామ పంచాయితీలు, ఆవాస గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉందేమో చూడాలని డిపిఓను ఆదేశించారు. ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపిడిఓలు, ఈవో పీ ఆర్డీ లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.. అదే విధంగా ఉపాధి హామీ పనులకు వచ్చే వారిని ఉ.10 గంటల లోపు పనులు ముగించుకొని ఏదైనా పని మిగిలి ఉంటే సాయంత్రం సదరు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ,మండల కేంద్రాల్లో పంచాయతీ ప్రాంతాల్లో రాజకీయ ప్రమేయం లేని స్వచ్ఛంద సంస్థల ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరగకుండా అవసరం ఉన్నపుడు నీరు త్రాగుతూ ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు కూడా అత్యవసర పనులు ఉంటే తప్ప బయటికి రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నీరు లేని పరిస్థితుల్లో రైతులు వరి పంట వేయకుండా ఉండేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. త్రాగు నీటి నిల్వలను చాలా పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ వివరించారు. అనంతరం శాఖల వారీగా ఆయా శాఖలు తీసుకోవలసిన చర్యల గురించి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, అదనపు ఎస్పీ నాగరాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, డిపిఎం అనుపమ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి సలీం బాషా, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డిఎంహెచ్ఓ ప్రవీణ్ కుమార్, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । ఏప్రిల్ । 11 । 2024



# లాయర్లను కలిసేందుకు అదనపు సమయం

- కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సమయంలో తన లాయర్లను కలిసేందుకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే.. వారానికి ఐదుసార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం రిజెక్ట్ చేయడంతో.. ఇంతకుముందులా వారానికి రెండుసార్లు మాత్రమే లాయర్లను కలవడానికి వీలుంటుంది. మరోవైపు.. తన అరెస్ట్, రిమాండ్‌ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని.. మనీలాండరింగ్‌పై ఈడీ తగిన ఆధారాలు చూపించిందని.. గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని హైకోర్టు స్పష్టం చేసింది. తమ ముందు ఉంచిన ఫైల్స్, మెటీరియల్‌ని బట్టి చూస్తే.. 'మాండేట్ ఆఫ్ లా'ను ఇఆ అనుసరించిందని స్పష్టమవుతుందని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం ఉండదని జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. దీంతో.. కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈమేరకు.. సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ తెలిపారు. తన అరెస్ట్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలె కూడా ఆ పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలావుండగా.. కేజ్రీవాల్ ఆరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ నేతని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా అరెస్ట్ చేయించారంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఢిల్లీ ముఖ్యమంత్రిని జైల్లో ఉంచాలని కోరుకుంటోంది. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్ తన లాయర్‌ని కలిశారు. అప్పుడు ఆయన ఓ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యేలంతా తమ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. దీని ఆధారంగా.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా విచారణ జరిపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, న్యాయవాదుల్ని కలవకుండా అడ్డుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో బస్సు బోల్తా : 15మంది మృత్యువాత

**రాయ్‌పూర్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దుర్గ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కుమ్హారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాప్రీం గ్రామ శివారులో మంగళవారం రాత్రి 8 గంటలకు ప్రైవేటు ఉద్యోగులతో వెళ్తున్న బస్సు గోతిలో పడింది. ఈ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా పలువురు గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. డిస్టలరీ కంపెనీకి సంబంధించిన 30 మంది ఉద్యోగులను బస్సులో ఇళ్లకు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు డియో దిగ్భాం÷–రతి వ్యక్తం చేశారు.

## కరువుకు కారణం నాటి కెసిఆర్ ప్రభుత్వమే

కావాలనే తప్పదోవ పట్టించే నాటకాలు

బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం

**మెదక్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గత ఏడాదిగా ప్రణాళిక లేకుండా నాటి ప్రభుత్వం ప్రవర్తించినందువల్లనే కరువు వచ్చిందని అన్నారు. అవినీతి అక్రమాలు వెలుగు చూడడంతో బిఆర్ఎస్ తప్పించుకునే క్రమంలో కరువు డ్రామాలు ఆడుతోందని అన్నారు. రైతులకు కరువు ఎలా, ఎప్పుడు వస్తుందో తెలియని అమాయకులు కారని అన్నారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేవంలో ఆమె పాల్గొన్నారు. రైతుల పంటలు పండుతున్నాయంటే కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్ సాగర్ ప్రాజెక్టుతోనే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతుందన్నారు.

## హుజూరాబాద్‌లో చెల్లని రూపాయి ఈటెల

- మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుంది
- ప్రచారంలో పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు

**మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

ఈటల రాజేందర్ మోసగాడని, తాను సంపాదించుకున్న అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను గెలిపించేందుకు ఆయన వద్ద రేవంత్ రెడ్డి రూ. 25 కోట్లు తీసుకున్నాడని కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మోసాలు చెప్పేందుకే ఇక్కడకు వచ్చాను. మీ అందరికి ఒక్కటే మాట చెబుతున్నా.. హుజురాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి.. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎలా చెల్లుతుందనేది ఆలోచించండి. 20 ఏండ్లు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయలేదు. హుజురాబాద్ ప్రజలను మోసం చేసిండు.. గజ్వేల్ ప్రజలను మోసం చేసిండు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మోసం చేసిండు. ఇవాళ మల్కాజ్‌గిరిలో మిమ్మల్ని మోసం చేయడానికి వస్తుండు తస్మాత్ జాగ్రత్త అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.తాను సంపాదించుకున్న అక్రమ సొమ్మును కాపాడుకునేందుకు బీజేపీ అభ్యర్థిగా మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడు ఈటల రాజేందర్. భూములను కాపాడుకోవాలని వచ్చాడు. దయచేసి ఈ విషయాన్ని మరిచపోవద్దు అని కౌశిక్ రెడ్డి సూచించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేవుడిని మొక్కుతా.. నమ్ముతా.. గుడి కట్టాలని చెబుతున్నారు. 20 ఏండ్లలో ఏ ఒక్కనాడు కూడా బొట్టు పెట్టుకోలేదు రాజేందర్. సిగ్గు లేకుండా ఇవాళ దేవుడి గురించి మాట్లాడుతున్నాడు. ఆయనకు ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డికి కూడా ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. మరి వీరు పార్లమెంట్‌లో ఏం మాట్లాడుతారు. అదే రాగిడి లక్ష్మారెడ్డికి ఇంగ్లీష్, హిందీలో అద్భుతంగా మాట్లాడుతారు.. పక్కా లోకల్ వ్యక్తి అయిన అతను మీ గొంతుకగా పార్లమెంట్‌లో మాట్లాడుతారు. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలని కౌశిక్ రెడ్డి కోరారు. గులాబీ శ్రేణులకు కేసీఆర్, కేటీఆర్ అండగా ఉంటారు. నా చేతులు జోడించి చెబుతున్నాను.. కొట్లాడుదాం. అధైర్య పడొద్దు. రేవంత్ రెడ్డితో ఏం కాదు. రేవంత్ అమ్ముడుపోయే వ్యక్తి. పార్లమెంట్ సభ్యుడిగా ఈ ఐదేండ్లలో ఏనాడైనా ముఖం చూపించాడా..? ఒకసారి ఆలోచించండి. సునీతకు మల్కాజ్‌గిరితో ఏం సంబంధం. బీజేపీతోని కుమ్మక్కై డమ్మీ అభ్యర్థి సునీతను నిలబెట్టి ఈటలను గెలిపించేందుకు రేవంత్ ఎ÷–లాన్ చేశారు. సేమ్ హుజురాబాద్ బై ఎలక్షన్స్‌లో ఏం చేసిండో.. మల్కాజ్‌గిరిలో అదే చేయబోతుండు. తస్మాత్ జాగ్రత్త. ఆనాడు నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. ఉప ఎన్నికలో అభ్యర్థిగా నేను ఉండాలి. కానీ ఇదే ఈటలతో రూ. 25 కోట్లు తీసుకొని అమ్ముడు పోయాడు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ బీజేపీ అభ్యర్థి గెలుస్తాడని చెప్పారు. ఇక లాభం లేదని చెప్పి నేను బీఆర్ఎస్‌లో చేరాను. డమ్మీ అభ్యర్థి బల్మూరి వెంకట్‌ను పోటీలో పెడితే.. 2500 ఓట్లు వచ్చాయి. ఈటల గెలిచాడని గుర్తు చేశారు కౌశిక్ రెడ్డి.

## నర్సింహులపేట ఎస్ఐ సతీష్ పై కేసు

విలేకరిపై దాడి కేసులో మానవహక్కుల కమిషన్ చర్యలు

**మహబూబాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ ఎస్‌హెచ్‌ఆర్‌సిలో నర్సింహులపేట ఎస్ఐ సతీష్ పై కేసు నమోదు అయ్యింది. అకారణంగా ఒక పత్రిక విలేఖరి, అతని సోదరుడిపై దాడి చేసి చేతులు విరగ్గొట్టిన నర్సింహులపేట ఎస్.ఐ గంద్రాతి సతీష్ పై మానవ హక్కుల కమిషన్ ఎట్టకేలకు కేసు నమోదు చేసింది. నర్సింహులపేట మండలం నర్సింహాపురం గ్రామానికి చెందిన మేకరబోయిన నాగేశ్వర్ ఆయన తమ్ముడు బ్రమ్మేష్ గత నెల 27 నా ఇచ్చిన ఫిర్యాదుపై ఈ మేరకు కేసు నమోదైంది. అలాగే జర్నలిస్ట్ నాగేశ్వర్ చేతులు విరగొట్టినందున మరో కేసును మోదు చేసినట్లు పేర్కొంది. గత నెల 15 తేది రాత్రి ఎస్. ఐ దాడి చేసి గాయపరిచి వారి మీదే అక్రమ కేసు పెట్టడని బాధితులు మేకరబోయిన నాగేశ్వర్, మేకరబోయిన బ్రమ్మేశ్ లు హక్కుల సంఘంనకు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విషయాలు పరిశీంచి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్ఐ గంద్రాతి సతీష్ పై కేసు మానవ హక్కుల ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు తమకు సమాచారం వచ్చినట్లు బాధితులు తెలిపారు. రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీకి ఈ మేరకు సమాచారం ఇచ్చారు. నర్సింహులపేట ఎస్. ఐ గంద్రాతి సతీష్ ఒక జర్నలిస్ట్, అతని సోదరుడిపై ఇద్దరిపై దాడి చేసి సుమారు 25 రోజులు అయిన ఎలాంటి చర్యలు పోలీస్ శాఖ చేపట్టకపోవడపై తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వై. గిరి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే నిందితుడు అయిన ఎస్. ఐ పై పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరుపాలని, బాధితులకు 10 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి, పెట్టిన అక్రమ కేసును విరామించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మానవ హక్కుల కాలరాసిన ఎస్. ఐ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఇప్పటికే రాష్ట్ర, జిల్లా పోలీసులను కోరామని డి. వై. గిరి తెలిపారు.

## హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలు చెప్పాల్సిందే

- ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే
- రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలను సైతం వెల్లడించాలని సూచించింది. దీనికి సంబంధించి ప్రచురణకర్తల పేర్లను ప్రకటించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికిషేన్ చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.

## తమిళనాట ఘోర రోడ్డు ప్రమాదం

- సైకిలిస్టును ఢీకొట్టి పల్టీలు కొట్టిన కారు
- ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు దుర్మరణం

**చెన్నై, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మధురై సమీపంలోని విరుదునగర్ – మధురై హైవేపై తిరుమంగళం దగ్గర ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం ఉదయం వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీ కొట్టి గాల్లో పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో కారులో వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురితో పాటు సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి మృతి చెందగా,.మరో నలుగురికి గాయాలయ్యాయి. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సీసీ టీవీ కెమెరాలో రికార్డయ్యాయి. అతి వేగంగా వస్తున్న కారు ముందు సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొని రెండు మూడు పల్టీలు కొట్టి.. రోడ్డుకు అవతలి వైపు పడింది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ చూసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు ఎవరన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్లియర్ చేశారు.

## సందేశ్‌ఖాలీ దుర్ఘటనలు

- సిబిఐకి కేసు అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు

**కోల్‌కత, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై నేరాలు, బలవంతపు భూ కబ్జాల ఆరోపణలపై సిబిఐ దర్యాప్తునకు కలకత్తా హైకోర్టు బుధవారం ఆదేశించింది. సిబిఐ దర్యాప్తును న్యాయస్థానం పర్యవేక్షిస్తుందని చీఫ్ జస్టిస్ టిఎస్ వివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. వ్యవసాయ భూములను చట్టవిరుద్ధంగా చేపల చెరువులుగా మార్చడంపై లోతుగా దర్యాప్తు జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని సిబిఐని డివిజన్ బెంచ్ ఆదేశించింది. మహిళలపై నేరాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరిపి నివేదికను ఇవ్వాలని సిబిఐని కోరింది. కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసిన డివిజన్ బెంచ్ ఆలోగా నివేదికను సమర్పించాలని సిబిఐని ఆదేశించింది. రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసులో తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ షేక్‌ను ప్రశ్నించేందుకు జనవరి 5న సందేశ్‌ఖాలీకి వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల బృందంపై దాడి జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో సందేశ్‌ఖాలీలో షాజహాన్ షేక్, అతని అనుచరులు అక్కడి మహిళలపై అత్యాచారాలకు, భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

## డివైడర్‌ను ఢీకొన్న కారు: మహిళ మృతి

**నాగర్ కర్నూలు, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

బిజినేపల్లి మండలంలో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు డివైడర్ ను ఢీకొట్టడంతో ఒక మహిళ మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. భక్తులు శ్రీశైలం నుంచి కర్నాటకకు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# బందరు పోలీస్ స్టేషన్ ముందు అలజడి

- పూర్ని నాని సహా అనుచరులపై కేసు

**మచిలీపట్నం,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):**

బందరు తాలుకా పోలీస్‌స్టేషన్ ముందు వైసీపీ ఎమ్మెల్యే పేర్నినాని , ఆయన అనుచరులు అలజడి రేపిన అంశంపై పోలీసులు చర్యలకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి ఎమ్మెల్యే పేర్నినాని, అతని అనుచరులపై చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఐపీసీ 188, 143, 427 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గత వారం బందరు నియోజకవర్గంలోని ఉల్లిపాలెం నూకాలమ్మ తల్లి జాతరలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనపై పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు వీరిలో వైసీపీ కార్యకర్తలు ఉన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై కేసులు ఎలా పెడతరాని ఆయన ప్రశ్నించారు. కార్యకర్తలతో సహా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. తాలూకా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ చాణిక్యతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలు వచ్చాయి. తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారంటూ నిరసనకు దిగారు. టీడీపీకి ఎస్ఐ కొమ్ముకాస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్యే ఆరోపించారు. మంగళవారం వైసీపీ కార్యకర్తలతో కలిసి చేసిన ధర్నాలో కొంత మంది పోలీస్ స్టేషన్‌లో సీసీ ఫుటేజ్, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. దీనిపై చిలకలపూడి పీఎస్‌లో తాలుకా పోలీసులు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా 144 సెక్షన్‌ను అతిక్రమించారని 188 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఉద్దేశ్వపూర్వకంగా పోలీస్ స్టేషన్ వద్ద గలాటా సృష్టించారని సెక్షన్ 143 కింద కేసు నమోదు అయ్యింది. సీసీ ఫుటేజ్, ఫర్నిచర్ ధ్వంసం చేసినందుకు సెక్షన్ 427 కింద పేర్ని నాని మరికొంత మందిపై కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది. మచిలీపట్నంలో ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లపై కేసు నమోదు అయ్యింది. పోలీస్ స్టేషన్‌లో కార్పొరేటర్లు మేకల సుబ్బన్న, మీర్ అస్గర్ అలీ, జవ్వాది రాంబాబు సీసీ ఫుటేజ్, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ క్రమంలో ముగ్గురు కార్పొరేటర్లపై చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో తాలుకా పోలీస్ స్టేషన్ సెంట్రీ కానిస్టేబుల్ హరికృష్ణ ఫిర్యాదు చేశారు. నేరుగా పోలీస్ స్టేషన్ పైనే దాడి చేసిన ఘటన కావడంతో .. పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఇలా చేయండ పోలీసు విధులకు ఆటంకం కలిగించడమేనని భావిస్తున్నారు. ఇప్పటికే కేసు నమోదు చేసినందున.. తదుపరి చర్యలు తీసుకునేదిశగా ఆలోచిస్తున్నారు.

## 23న మరిడి మహాలక్ష్మి జాతర

- వైభవంగా నిర్వహిస్తామన్న అయ్యన్న

**నర్సీపట్నం, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

నర్సీపట్నంలో ఈ నెల 23న మరిడి మహాలక్ష్మి జాతర వైభవంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. పట్టణ ప్రముఖులతో మాట్లాడుతూ.. మూడేళ్లకోసారి జరిగే మరిడిమాంబ జాతరను ఈసారి నిబంధనలు ఒప్పుకొన్నా.. ఒప్పుకోకున్నా నిర్వహించి తీరుతామన్నారు. అమ్మవారి నగలు సోదరుడు జెమీలు వద్ద ఉన్నాయి. వాటిని గత పండగకు ఇవ్వలేదు. ఈసారి అలంకరించకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు. విజయ్ మాట్లాడుతూ.. నూకాంబిక అమ్మవారి ఆలయ పునరుద్ధరణకు రుత్తల లచ్చాపాత్రుడు కుటుంబీకులు రూ.10 లక్షలు ఇస్తే రూ.40 లక్షలు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా జాతరలో గరగల ఊరేగింపు ఆగదని స్పష్టం చేశారు. పట్టణానికి చెందిన పలువురు మాట్లాడుతూ ఇది ఊరి పండగ.. అందరం కలిసి ఘనంగా నిర్వహిద్దామన్నారు.

## కవిత కేసులో సిబిఐ ఇంటరాగేషన్

- సవాల్ చేస్తూ కవిత పిటిషన్
- 26కు వాయిదా వేసిన కోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై ఈనెల 26న సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగనుంది. ఇప్పటికే కోర్టులో వాదనల సందర్భంగా కవితను తీహార్ జైల్లో విచారించామని కోర్టుకు సీబీఐ తెలిపింది. అయితే పిటిషన్‌పై రిప్లై కాపీ ఇవ్వలేదు. దీనిపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని సీబీఐ తెలిపింది. అటు కవిత తరపున రాణా, మోహిత్ రావు వాదనలు వినిపించారు. సీబీఐ తమకు రిప్లై కాపీ ఇవ్వలేదని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సీబీఐ విచారణపై శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. అయితే కవితను 6వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకే సీబీఐ విచారించిందని చెప్పారు. ఆర్డర్ రాకుండానే సీబీఐ విచారణ జరిపిందని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. ముందుగా విచారించాలంటే మరోసారి అప్లికేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని జడ్జి సూచించారు. దీంతో 26వ తేదీన వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ చెప్పింది. ఈ క్రమంలో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు వాయిదా వేసింది.

## కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

**హనుమంత వాహనంపై దర్శనమిచ్చిన స్వామి**

**తిరుపతి, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

తిరుపతి కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు హనుమంత వాహనంపై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు గజ వాహనంపై రాములవారు దర్శనమిస్తారని వేద పండితులు వివరించారు. మరోవైపు తిరుమలలో భక్తులరద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నేరుగా క్యూలైన్లో నిలబడి దర్శనం చేసుకుంటున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 55,756 మంది భక్తులు దర్శించుకోగా 17,866 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 2.71 కోట్లు వచ్చిందన్నారు.

## కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్

**వైరల్‌గా మరిన పోస్ట్**

**హైదరాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్‌గా ఉంటారు. రాజకీయ పరంగానే కాదు.. సామాజికంగా, అత్యవసరమైన వారి అభ్యర్థనలకు సైతం స్పందిస్తుంటారు. అయితే, తాజాగా కేటీఆర్ ఓ ఇంట్రస్టింగ్ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌కు సినీ నటి సమంత కామెంట్ చేశారు. దాంతో ఆ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత కామెంట్‌కు నెటిజన్లు సమాధానాలు ఇస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కేటీఆర్.. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సైతం ఉండటంతో నిత్యం సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు.. అధికార పక్షం నుంచి వస్తున్న విమర్శలు, ఆరోపణలు, కేసులను ఎదుర్కొంటూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రమ్‌లో కేటీఆర్ ఒక ఫోటో షేర్ చేశారు. చుట్టూ జనాల మధ్య తాను చిరునవ్వులు చిందిస్తూ ఉన్న ఫోటోను పోస్ట్ చేశారు కేటీఆర్. ఆ ఫోటోకు క్యాప్షన్ కూడా పెట్టారు. 'జీవితం మిమ్మల్ని ఎలాంటి పరిస్థితుల్లోకి నెట్టినా.. చిరునవ్వుతో ఎదుర్కోవాలి' అంటూ క్యాప్షన్ పెట్టారు. కేటీఆర్ ఫోటోకు ఫస్ట్ కామెంట్ సమంత చేసింది. కేటీఆర్ షేర్ చేసి ఫోటోను లైక్ చేయడమే కాకుండా.. ఆ ఫోటోకు 'నమస్తే' ఎమోజీని కామెంట్‌గా పెట్టింది సమంత. దీంతో ఈ ఫోటో కాస్తా వైరల్ అయ్యింది. సమంత కామెంట్‌పై నెటిజన్లు రకరకాల కమెంట్స్, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ముగింపుదశకు నిజం గెలవాలి కార్యక్రమం

**13న పెద్ద ఎత్తున ముగింపు సభకు ఏర్పాట్లు**

**అమరావతి, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తలపెట్టిన 'నిజం గెలవాలి' యాత్ర ముగింపుకు వచ్చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో ఈనెల 13న 'నిజం గెలవాలి' ముగింపు సభ నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. టీడీపీ అధినేత అరెస్ట్‌తో మనస్థాపం చెందిన కుటుంబాలను 'నిజం గెలవాలి' పేరుతో భువనేశ్వరి పరామర్శించారు. ఇప్పటి వరకు భువనమ్మ 8,500 కిలోమీటర్లు ప్రయాణించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు వారికి ఆర్థిక సాయం అందజేశారు. గత 6 నెలలుగా 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 95 నియోజకవర్గాల్లో 194 బాధిత కుటుంబాలను పరామర్శించారు. చంద్రబాబు అరెస్టుతో మనస్తాపం చెంది దాదాపు 206 మంది మృతి చెందారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు తిరువూరులో పూర్ణయ్య స్థలం వద్ద 'నిజం గెలవాలి' ముగింపు సభ జరుగనుంది. 'నిజం గెలవాలి' ముగింపు సభకు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీడీపీ అధినేత అక్రమ అరెస్ట్‌తో మనస్థాపం చెందిన అనేక మంది టీడీపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వారి గురించి తెలుసుకున్న టీడీపీ అధినేత సతీమణి భువనేశ్వరి.. బాధిత కుటుంబాలను కలవాలని నిర్ణయించారు. అందుకు 'నిజం గెలవాలి' పేరుతో యాత్రకు భువనమ్మ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అనేక మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలను కలిసి పరామర్శించారు. నేనున్నానంటూ వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగారు. భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమానికి అశేష ప్రజాదరణ లభించింది. గతేడాది అక్టోబర్‌లో 'నిజం గెలవాలి' యాత్ర ప్రారంభం అవగా.. ఆరు నెలలుగా కొనసాగింది. విడతలవారీగా 'నిజం గెలవాలి' పేరుతో బాధిత కుటుంబాలను భువనమ్మ పరామర్శించారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కు కెసిఆర్ పరామర్శ

**జగిత్యాల, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే తండ్రి, ప్రముఖ న్యాయవాది హనుమంతరావు(85) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హనుమంతరావు న్యాయవాదిగా పనిచేశారు. ఎంతోమంది పేదలకు న్యాయ సహాయం అందించారు. ఇక కేసీఆర్ వెంట హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ

- మంత్రి రాజకుమార్ పార్టీకి, పదవికి రాజీనామా

**న్యూఢిల్లీ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

దిల్లీ మద్యం పాలసీ కేసులో తమ అధినేత, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుతో సంక్షోభంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం దిల్లీ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ రాజీనామా చేశారు. కేబినెట్, పార్టీ పదవులను వదులుకున్నారు. ఆయన ఇప్పటివరకు సంక్షేమశాఖ మంత్రిగా ఉన్నారు. పార్టీపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఈ ప్రకటన చేశారు.ప్రజలకు సేవ చేసేందుకు, అవినీతిపై పోరాడాలన్న బలమైన సంకల్పాన్ని చూసి ఆప్‌లో చేరాను. కానీ ఈరోజు ఆ పార్టీనే అవినీతికి అడ్డాగా మారిపోయింది. అందుకే పార్టీని వీడాలని నిర్ణయించుకున్నానని రాజ్‌కుమార్ వెల్లడించారు. ఆప్‌లో నాయకత్వ పదవులకు నియామకాల విషయంలో వివక్ష ఉందని ఆరోపించారు. తాను దళితుల కోసం పని చేయలేనప్పుడు ఆ పార్టీలో ఉండటం వృథా అని వ్యాఖ్యానించారు. ఆయన పటేల్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేజ్రీవాల్ అరెస్టు తర్వాత ఒక మంత్రి రాజీనామా చేయడం ఇదే తొలిసారి. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు ఆప్‌ను కుదిపేస్తోంది. కేజ్రీవాల్, సీనియర్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్‌లు ఈ కేసులో అరెస్టయ్యారు. ఇటీవలే సంజయ్ బెయిల్‌పై బయటకు వచ్చారు. మరో కీలక నేత సత్యేందర్ జైన్ కూడా మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన సంగతి తెలిసిందే. అలాగే అవినీతి ఆరోపణల కింద పలువురు నేతలకు దర్యాప్తు సంస్థలు సమన్లు ఇస్తోన్న విషయం విదితమే.

## రోడ్డు ప్రమాదంలో పదిమందికి గాయాలు

**అనంతపురం,ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది. ఓ బండి వైదర్‌ను ఢీకొని పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ విషాదకర సంఘటన పామిడి మండలం గజరాంపల్లి వద్ద బుధవారం చోటు చేసుకుంది. ప్రమాదంలో పది మంది ప్రయాణికులు గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఐపిఎల్ బెట్టింగ్ దందాపై పోలీసుల నిఘా

- మియాపూర్‌లో ఆన్‌లైన్ ముఠా పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

ఐపీఎల్ వచ్చిందంటే చాలు.. క్రీడాభిమానుల సందడి కన్నా బెట్టింగ్ రాయుళ్ల హంగామానే ఎక్కువైపోతుంది. రహస్యంగా బెట్టింగ్ దందాను నడిపిస్తూ.. లక్షల నుంచి కోట్ల దాకా భారీ మొత్తాన్ని పొగేసుకుంటున్నారు. అటు.. బెట్టింగ్స్ వేస్తున్న వాళ్లు రోడ్డుపాలవుతున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు రంగంలోకి దిగి.. బెట్టింగ్ ముఠాల ఆటకట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడ దాక్కున్నా.. వెతికి మరీ పట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఆల్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను పట్టుకున్నారు. మొత్తం ఆరుగురి నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. గుంటూరులోని నర్సారావు పేటకు చెందిన శాకమూరి వెంకటేశ్వరరావు అలియాస్ చిన్ను ఆద్వర్యంలో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం నడుస్తోంది. మియాపూర్ పీఎస్ పరిధిలోని మాతృశ్రీ నగర్‌లో ఉన్న శ్రీనిధ సర్వీస్ అపార్ట్‌మెంట్ అడ్డాగా ఈ బెట్టింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్టు సమాచారం అందింది. దీంతో.. పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, నిందితుల అడ్డాకు వెళ్లి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 'క్రికెట్ లైవ్ గురు', 'లక్కీ ఆన్‌లైన్ యాప్'ల ద్వారా ఈ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి 43,57,461 రూపాయలతో పాటు ల్యాప్ టాప్స్, కొన్ని మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో 50 మంది దాకా ఫండర్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పుడు వారి ఆచూకీ కనుగొనే పనిలో నిమగ్నమయ్యారు. ఈ బెట్టింగ్ లావాదేవీల కోసం నిందితులు ఐదు బ్యాంక్ ఖాతాలను వినియోగించినట్లు తెలిసింది. ఈ ఐదు ఖాతాల్లో మూడున్నర లక్షలు ఉండగా.. ఆ మొత్తం అమౌంట్‌ని ఫ్రీజ్ చేసేశారు. నిందితుల్లో ప్రధాన నిందితుడైన వెంకటేశ్వరరావుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా గైని నందిత

- లాస్య సోదరికే టిక్కెట్ ఖరారు చేసిన కెసిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించింది. తమ పార్టీ నుంచి దివంగత సాయన్న మరో కూతురు నందితను ప్రకటించింది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. శ్రీ గణెళిష్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. శ్రీ గణెళిశ్ ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. విపక్ష బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి పేరును బుధవారం నాడు ఖరారు చేసింది. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి గైని నివేదితకు పార్టీ టికెట్ ఇచ్చింది. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం నాడు అధికారికంగా వెల్లడించారు. నివేదిత అభ్యర్థిత్వానికి సంబంధించి స్థానిక నేతలు, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆమె మృతితో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్ సభ ఎన్నికలతోపాటు మే 13వ తేదీన కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగనుంది. గత ఏడాది కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అతని పెద్ద కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో సెంటిమెంట్ వర్కవుట్ అయ్యింది. లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఉప ఎన్నిక అనివార్యం కావడంతో మరోసారి సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేసింది.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

గురువారం । ఏప్రిల్ । 11 । 2024



# రాధాకిషన్ రావుకు 12 వరకు రిమాండ్ పొడిగింపు

- ఒక్కొక్కరే బయటకు వస్తున్న బాధితులు
- షేర్లు బలవంతంగా రాయించుకున్నట్లు కేసు

హైదరాబాద్, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :

ఫోన్ ట్యాపింగ్ కేసు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు ఈనెల 12 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో రాధాకిషన్ రావు కస్టడీ ముగియడంతో ఆయనను ఉదయం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. దీంతో రాధాకిషన్‌కు ఈ నెల 12 వరకు రిమాండ్ కొనసాగిస్తున్నట్ల కోర్టు తెలిపింది. జైల్‌లో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని ఈ సందర్భంగా కోర్టుకు రాధా కిషన్ తెలిపారు. జైల్ సూపరింటెండెంట్‌ను కూడా కలవనీయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులను కోర్టు ప్రశ్నించింది. లైబ్రరీతో పాటు జైలు సూపరింటెండెంట్‌ను కలిసేలా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బాధితులు ఒక్కొక్కరిగా బయటకొస్తున్నారు. 2024 ఏప్రిల్ 4 బుధవారం నాడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పై మరో కేసు నమోదైంది. క్రియా హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్లతో కలిసి తనపై ఉన్న షేర్లు బలవంతంగా రాయించుకున్నారని చైర్మన్ వేణుమాధవ్ చెన్నుపాటి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. అంతే కాక తనపై ఉన్న యాజమాన్య హక్కులను కూడా మార్పిడి చేశారని బాధితుడు పోలీసులకు తెలిపారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు రాధా కిషన్ రావుతో సహా ఇన్ స్పెక్టర్ గట్టుమల్లు, ఎస్ ఐ మల్లికార్జున్ పలువురు పోలీస్ అధికారులపై కేసు నమోదు చేశారు. 2018 నవంబర్ లో తనను టాస్క్ ఫోర్స్ ఆఫీస్ తీసుకువెళ్లి పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించారని వేణుమాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాధా కిషన్ రావు అరెస్ట్ కావడంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసానని తెలిపారు. రాధాకిషన్ తో సహా నలుగురు అధికారులపై ఐపీసీ సెక్షన్ 386,365,341, 120(బీ) రెడ్ విత్ 34 సె÷-టక్షెన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలుస్తుంది. మరోవైపు రాధా కిషన్ రావుకు ఏప్రిల్ 12వరకు రిమాండ్ పొడిగించింది నాంపల్లి కోర్టు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన ఆయన ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్నారు. ఇవాళ్టితో రాధా కిషన్ రావు కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఈ సందర్భంగా చంచల్ గూడ జైలులో జైలు సూపరిండెంట్ ను కలవనివ్వడం లేదని.. లైబ్రరీకి వెళ్లనివ్వడం లేదంటూ మేజిస్ట్రేట్ దృష్టికి తీసుకోచ్చారు రాధా కిషన్ రావు. సూపరిండెంట్ ను కలిసేందుకు అలాగే.. లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మేజిస్ట్రేట్ ఆదేశించింది. అనంతరం రాధా కిషన్ రావును చంచల్ గూడ జైలుకు తరలించారు పోలీసులు.

## సర్వేపల్లి నియోజకవర్గంలో భూకుంభకోణాలు

- మంత్రి అల్లుడి కోసం బలవంతంగా భూ కబ్జాలు
- మీడియా సమావేశంలో మండిపడ్డ సోమిరెడ్డి

నెల్లూరు, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :

సర్వేపల్లి నియోజకవర్గంలో భూకుంభకోణాలు పెరిగిపోయాయని మాజీ మంత్రి, తెదేపా నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. కలెక్టర్ జోక్యం చేసుకొని పేదల ఆస్తుల్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి కాకాణి, ఆయన అల్లుడి కంపెనీ కోసం అప్పనంగా భూములు కట్టబెడుతున్నారు. సుధాకర్ అనే వ్యక్తికి కాకాణి అల్లుడు ఫోన్ చేసి బెదిరించారు. బినామీ కంపెనీ కోసం రైతుల నుంచి భూములు లాక్కున్నారు. ఇళ్ల పట్టాలను శాశ్వత పట్టాలుగా మార్చి జీవో తెచ్చారు. ఆ పట్టాలను వైకాపా నాయకులు తమ ఇళ్లలో పెట్టుకున్నారు. 40 ఏళ్ల నుంచి ఆధీనంలో ఉన్న భూములను కబ్జా చేస్తారా? కాకాణి భూ కబ్జాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? భూ అక్రమాలపై లోకాయుక్తకు వెళ్లాం. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఆస్తులు కాపాడాలి. విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి కాకాణి ఆధ్వర్యంలో దోపిడీ జరుగుతుందని ఆడియోలను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బయట పెట్టారు. నియోజకవర్గంలో 7 వేల ఎకరాల భూమి అందజేశామని చెబుతున్నారు.. ఆ వివరాలు మండల కార్యాలయాల్లో డిస్ ప్లే చేయాలని కోరారు. శాశ్వత భూహక్కు కల్పిస్తున్నామని చెబుతూ..దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే తెలుగుదేశం పార్టీలో చేరుతున్న నేతలను బెదిరిస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వివరించారు. మనుబోలు మండలంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి వార్నింగ్ ఇచ్చారని గుర్తుచేశారు. మంత్రి కాకాణి అల్లుడు భూ దోపిడీకి అడ్డూ అదుపు లేదని మండిపడ్డారు. అల్లుడి కోసం రామదాసు కండ్రిగలో బినామీ కంపెనీకి 56 ఎకరాల భూమిని కట్టబెట్టారని ఆరోపించారు. ఆ భూమి విలువ రూ.కోట్లలో ఉంటుందని స్పష్టం చేశారు. పేదల పట్టాలు ఇంట్లో పెట్టుకొని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెదిరిస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో చేరితే పట్టా ఇవ్వనని బెదిరింపులకు పాల్పడుతున్నారని గుర్తుచేశారు. వైసీపీలో చేరాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని వివరించారు. సర్వేపల్లి బ్లాక్ మెయిల్ కేంద్రంగా మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భూ దోపిడీకి సంబంధించి ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళతామని వివరించారు. సర్వేపల్లిలో మంత్రి కాకాణి, అతని అల్లుడి ఆగడాలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి కోరారు.

## విశాఖ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా సత్యారెడ్డి

**అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిగా వేగి వెంకటేశ్**

విశాఖపట్టణం, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :

కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండో జాబితాను అధిష్ఠానం మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ప్రకటించారు. విశాఖ ఎంపీ స్థానంతోపాటు భీమిలి, దక్షిణం, గాజువాక అభ్యర్థులను ప్రకటించారు. ఎంపీ స్థానాన్ని సినీ నిర్మాత పులుసు సత్యనారాయణ రెడ్డి (సత్యా రెడ్డి)కి కేటాయించారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా. విశాఖలో స్థిరపడ్డారు. తెలుగు సేన పార్టీని స్థాపించి.. తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. ఆయన ఇప్పటివరకు ఉద్యమ నేపథ్యమున్న 53 సినిమాలు నిర్మించారు. ఉక్కు నిర్వాసితులతో దిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ 'ఉక్కు సత్యాగ్రహం' సినిమా చిత్రీకరించారు. అందులో స్టీల్‌ప్లాంట్ ఉద్యమనేతగా, కథానాయకుడి పాత్ర పోషించడంతోపాటు ఆ సినిమాకు నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు వహించారు. అందులో ప్రజా గాయకుడు, దివంగత గద్దర్ కూడా నటించారు. అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిగా వేగి వెంకటేశ్‌ను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుడిగా, పీసీసీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈయన తండ్రి బాబూరావు కాంగ్రెస్‌లో పనిచేశారు. పార్టీకి వీరు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని వెంకటేశ్‌ను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు.

## స్వార్థ రాజకీయాలు నడుపుతున్న పవన్

- డబ్బులకు అమ్ముడు పోయిన నేత పికె
- పోతిన మహేశ్ ఘాటు విమర్శలు

విజయవాడ, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :

విజయవాడలో కూటమికి భారీ షాక్ తగిలింది. జనసేనకు షాక్ ఇస్తూ పశ్చిమ నియోజకవర్గ జనసేన ఇంఛార్జి పదవికి పోతిన వెంకట మహేష్ ఆ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. జగన్ సమక్షంలో వైకాపాలో చేరారు. వైకాపా గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. రాజీనామా అనంతరం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆవేశంలోనో.. సీటు రాలేదోనో తాను జనసేన పార్టీకి రాజీనామా చేయలేదన్న.. భవిష్యత్తు ఇచ్చేవాడు నాయకుడని, పవన్‌ను నమ్మి అడుగులేసి తామంతా మోసపోయా మని పోతిన మహేష్ ఆ లేఖలో పేర్కొన్నారు. కొత్తతరం నాయకత్వం కోసం గుడ్డిగా అడుగులు వేశామని అన్నారు. పవన్ కల్యాణ్ మార్పు తీసుకొస్తాడని నమ్మాం. 2014లో పోటీ చేయకపోయినా, 2019లో ఒక్క సీటు గెలిచిన 2024పై ఆశలు పెట్టుకున్నాం. జరుగుతున్నది, జరిగింది అర్థం కాక పిచ్చెక్కింది. అయినా పవన్ కల్యాణ్‌లో స్పందన లేదు. రాష్ట్ర ప్రజలకు, కాపు యువతకు , నాలాంటి కొత్తతరం నాయకులకు పవన్ సమాధానం చెప్పాలని, పవన్ కల్యాణ్ నిజ స్వరూపం అందరూ తెలుసుకోవాలన్నారు. మేడిపండు చూడ మేలిమి ఉండు.. పొట్ట విప్పి చూడు పురుగులుండు.. లాంటి వ్యక్తి పవన్ కల్యాణ్ అంటూ విమర్శలు చేశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే వ్యక్తితో ఇన్నేళ్ళు ప్రయాణం చేసినందుకు మామీద మాకు అసహ్యం వేస్తుంది. పార్టీ నిర్మాణం, క్యాడర్ పై పవన్ దృష్టి సారించలేదు.అన్నీ తాత్కాలికం.. అంతా నటన.. నమ్మి నట్టేట మునిగిపోయాం అంటూ వాపోయారు. ప్రజలు జనసైనికులకంటే తెలివైనవారు. పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు ప్రజలకు అర్థం కావట్లేదు అనుకున్నాం. ఎంత చెప్పినా ప్రజలకు జనసేన పట్ల నమ్మకం రాలేదు. 25 కేజీల బియ్యం కాదు.. 25 ఏళ్ల భవిష్యత్తు కావాలనే పవన్ కళ్యాణ్ కనీసం 25 సీట్లలో పోటీ చేయలేకపోయారు అని అన్నారు. 21 సీట్లతో రాష్ట్ర ప్రజలకు, జనసేనకి ఏం భవిషత్తు ఇవ్వగలరు. పవన్ స్వార్దానికి మా కుటుంబాలు బలైపోతున్నాయన్నారు. పార్టీలో మీకు తెలియకుండా అన్నీ జరుగుతున్నాయని భ్రమ పడ్డాం. కానీ అన్నీ మీకు తెలిసే అన్నీ జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ చూపులో ద్వంద అర్థాలు ఉన్నాయి. సీట్లన్నీ తెలుగుదేశం నాయకులకే కేటాయించారు. గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు మీకోసం నిలబడతారా? జనసేన ఎందుకు పెట్టారు.. ఏం ఆశించి పెట్టారు.. అసలు జనసేన ఎవరికోసం పెట్టారు? అంటూ ప్రశ్నలు సంధించారు. పార్టీ పెట్టింది రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పెట్టారని తెలుస్తోంది. మేము రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు అమ్ముకుంటే, మీరు ఆస్తులు కొనుక్కున్నారు. మా రక్తమాంసాలపై మీరు భవంతులు కట్టుకున్నారు. కాకినాడ మేయర్ సరోజ, శేష కుమార్, విశాఖలో మహిళా నాయకురాలికి మాత్రమే పదవులు పొడిగించారు. మీ గురించి, పార్టీలో బ్రోకర్ పనులు బయట పెడుతున్నారనే భయంతోనే వాళ్ల పదవులు పొడిగించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో జనసేన నుండి పోటీకి ఒక్క కాపు నాయకుడు దొరకలేదా.. అన్ని పార్టీలు విధేయతకు పట్టం కట్టాయి. గెలిచే భీమవరం స్థానాన్ని వదిలి పిఠాపురం ఎందుకు వెళ్ళారు. భీమవరంలో టీడీపీ నాయకుడిని ఎందుకు తీసుకొచ్చి టికెట్ ఇచ్చావు. సొంతఇల్లు కట్టుకోవడానికి భీమవరం ఎమ్మెల్యే ఇబ్బందులు పెడుతున్నారని చెప్పిన మాట అవాస్తవం. ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడివి అయ్యుండి వేరే పార్టీ నేత కాళ్లు ఎందుకు పట్టుకున్నావ్? అంటూ విమర్శలు గుప్పించారు. స్వార్థరాజకీయ ప్రయోజనాలు కలిగిన వ్యక్తి పవన్. అందుకే పార్టీ నిర్మాణంపైగానీ, కేడర్‌పైగానీ ఆయన ఏనాడూ దృష్టి పెట్టలేదని పవన్‌కు పోతిన మహేష్ చురకలు అంటించారు. విజయవాడ వెస్ట్ సీటు కోసం మొదటి నుంచి ఆసక్తికర రాజకీయం నడిచింది. టీడీపీ నుంచి ఇద్దరు నేతలు సీటు కోసం యత్నించగా.. పొత్తులో భాగంగా జనసేనకు వెళ్లొచ్చనే ప్రచారం తొలి నుంచి నడిచింది. దీంతో మహేష్ పవన్ నుంచి ఆ సీటు తనకేనని మాట తీసుకున్నారు. ఈ లోపు సీన్‌లోకి అనూహ్యంగా ఎంట్రీ ఇచ్చిన ఏపీ బీజేపీ.. పొత్తులో భాగంగా ఆ సీటును తన్నుకుపోయింది. పవన్ ద్వారా చంద్రబాబు తన అనుచరుడు సుజనా చౌదరి(బీజేపీ)కి ఇప్పించుకున్నారు.

## ఇరుకున పడ్డ బిజెపి ఎంపి అభ్యర్థి

- ప్రచారంలో మహిళకు ముద్దు
- విమర్శలు గుప్పించిన తృణమూల్

కొల్‌కత్తా, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :

బెంగాల్ సిఎం దీదీ ఇలాకాలో కమలం పార్టీ ఇరుకున పడింది. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేస్తూ.. ఓ మహిళకు ముద్దు పెట్టాడు. దాంతో బీజేపీపై దాడి కోసం ఎదురు చూస్తున్న అధికార తృణముల్ కాంగ్రెస్ పార్టీకి.. అవకాశం అంది వచ్చినట్లు అయింది. అంతే ముద్దు ఘటనతో బీజేపీపై సోషల్ మీడియా వేదికగా దీదీ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది.లోక్‌సభ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. దీంతో పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర మాల్దా లోక్‌సభ నుంచి ప్రస్తుత ఎంపీ కగేన్ ముర్మకు బీజేపీ మరోసారి అవకాశం ఇచ్చింది. దాంతో ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో సోమవారం సదరు లోక్ సభ నియోజకవర్గ పరిధిలో చంచల్ సమీపంలోని శ్రీహిపుర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అయితే అక్కడి స్థానిక మహిళ బుగ్గపై ముర్మ ముద్దు పెట్టారు. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే ఇప్పటికే సందేశ్ కాలీ ఘటనలో అధికార తృణముల్ కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటుంది. అలాంటి వేళ బీజేపీ నాయకుడు మహిళను ముద్దు పెడుతోన్న ఫోటోలు వైరల్ కావడంతో.. దీదీ పార్టీ నాయకులు ఆగమేఘాల మీద రంగంలోకి దిగిపోయారు. ఈ క్రమంలో బీజేపీపై దీదీ పార్టీ నాయకులు ఘాటైన విమర్శలు గుప్పించారు. ఆ పార్టీలో మహిళ వ్యతిరేక రాజకీయ నాయకులకు కొదవ లేదన్నారు. ఇదే ఘటనపై మాల్దా జిల్లా టీఎంసీ ఉపాధ్యక్షుడు దులాల్ సర్కార్ సైతం స్పందించారు. ఈ ఘటనను ఖండించారు. ఇది బెంగాల్ సంస్కృతికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఇలాంటి పనులు చేసి ఓట్లు అడుక్కుంటున్నారంటూ బీజేపీ నాయకులపై విరుచుకు పడ్డారు. అయితే ఎవరు కావాలో నిర్ణయించు కోవాలంటూ ఆయన ప్రజల విజ్ఞతకే వదిలేశారు. అయితే మహిళకు ముద్దు పెట్టిన ఘటనపై బీజేపీ ఎంపీ అభ్యర్థి ముర్మ స్పందించారు. ముద్దు పెట్టిన మహిళ.. చిన్న పిల్ల అని చెప్పారు. అమెకు ముద్దు పెట్టడం వెనుక ఎలాంటి కుట్ర లేదన్నారు. అయితే తాను ముద్దు పట్టిన ఘటనపై అధికార తృణముల్ కాంగ్రెస్ పార్టీ నానా యాగీ చేస్తుందని విమర్శించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని ముర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మరోవైపు ఈ ముద్దు ఘటనపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతోంది. దీంతో ముద్దు పెట్టించుకొన్న మహిళ సైతం స్పందించింది. ఆయన తనను తన సొంత కుమార్తెగా భావించి ముద్దు పెట్టారని పేర్కొంది. అందులో ఇబ్బంది ఏముందని ప్రశ్నించింది. అయితే ఈ ఘటనకు సంబంధించిన ఫోటోను ప్రజలు.. సోషల్ మీడియాలో వైరల్ చేస్తుండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది వారి మురికి మనస్తత్వానికి నిదర్శనమని ఆమె అభివర్ణించింది. బీజేపీ ఎంపీ ముర్మ.. తనను కుమార్తెగా భావించారని.. అందుకే ఆయన తనను ప్రేమతో ముద్దు పెట్టారని చెప్పింది. తన తల్లిదండ్రులు ఉన్న సమయంలోనే ఆయన తనకు ముద్దు పెట్టారని గుర్తు చేసింది. అదే సమయంలో ఈ ఫొటో తీశారని ఆ మహిళ స్పష్టం చేసింది. బెంగాల్ లోఎని నార్త్ మాల్దా లోక్ సభకు బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్మూ పోటీచేస్తున్నారు. ఏప్రిల్ 8 ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. తన నియోజకవర్గ పరిధిలోని శ్రిహిపూర్ గ్రామంలో ప్రచారానికి వెళ్లారు. ఈ క్రమంలో ఓ యువతి చెంపపై ముద్దు పెట్టారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది. దీనిపై ట్విట్టర్లో స్పందించిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బెంగాలీ మహిళలపై వేధింపులు ఆపాలని సూచించింది. బీజేపీ అభ్యర్థులు చేష్టలు ప్రచారంలోనే ఇలా ఉంటే..అధికారంలోకి వస్తే ఇంకా ఎలా ఉంటాయో ఆలోచించుకోవాలని విమర్శలు చేసింది. అయితే ఈ ముద్దు ఘటనపై స్పందించిన ఎంపీ ఖగేన్ ముర్మూ ఆ యువతి తనకు కూతురు లాంటిది..కూతురికి ముద్దుపెడితే తప్పేంటి.? కుట్రపూరితంగా వివాదం చేస్తున్నారు. టీఎంసీపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. అలాగే యువతి కూడా బీజేపీ ఎంపీకి మద్దతిచ్చింది. ఆయన తన కూతురిలా ముద్దుపెట్టుకుంటే తప్పేంటని ప్రశ్నించింది.ఆ ఫోటో తీసేటప్పుడు తన అమ్మానాన్న కూడా ఉన్నారని అన్నారు.

## అటువారు ఇటు..ఇటువారు అటు

- టిడిపిలోకి ఇక్బాల్..వైకాపాలోకి పోతిన తదితరులు

అమరావతి, ఏప్రిల్10(పీపుల్స్ మోటివేషన్) :

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అటువాళ్లు ఇటు..ఇటువాళ్లు అటు చేరుతున్నారు. తాజాగా వైకాపాకు రాజీనామా చేసిన ఎమ్మెల్సీ ఇక్బాల్ టిడిపిలో చేరారు. జనసేనకు రాజీనామా చేసిన పోతిన రమేశ్ వైకాపాలో చేరారు. వైకాపా ఎమ్మెల్సీ, హిందూపురం నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేత మహమ్మద్ ఇక్బాల్ తెదేపాలో చేరారు. అధినేత చంద్రబాబు ఆయనకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్బాల్ ఇటీవలే వైకాపాకు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీనికి సంబంధించిన లేఖలను సీఎం జగన్, మండలి ఛైర్మన్‌కు పంపారు. ఇకపోతే ఎన్నికల వేళ వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. తాజాగా జనసేన నేత పోతిన మహేష్, మాజీ ఎమ్మెల్యేలు పాములు రాజేశ్వరి, రమేష్ రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో బుధవారం ఉదయం రాయచోటి మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి, పోతిన మహేష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరి ముగ్గురికి పార్టీ జెండా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. అయితే, పోతిన మహేష్ ఇటీవలే జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్రమైన ఆరోపణలు చేసి పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావం నుంచి పవన్ వెంట నడిచిన విజయవాడ వెస్ట్ ఇన్‌చార్జ్ పోతిన మహేష్ వైస్సార్‌సీపీలో చేరడంతో జనసేన్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలిందని చెప్పాలి. విజయవాడ వెస్ట్‌ను టికెట్‌ను బీజేపీ అభ్యర్థి సుజానా చౌదరికి పవన్ కల్యాణ్ కేటాయించడంతో పోతిన మహేష్ జనసేను వీడారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation




# ఓటిటిలోకి వచ్చేస్తున్న గోపీచంద్ భీమా

టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహించగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రం మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఏప్రిల్ 25 నుంచి ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ ఈ సినిమాను నిర్మించగా.. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించాడు. ప్రియాంక భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా అలరించిన ఇందులో వెన్నెల కిషోర్, రఘుబాబు, నాజర్, నరేష్ కీలకపాత్రల్లో నటించారు.

# హాలీవుడ్ యాక్షన్ మూవీ జోకర్‌కు సీక్వెల్

హాలీవుడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోకర్ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. 'జోకర్: ఫోలీ ఏ డీక్స్' అంటూ ఈ సినిమా రానుండగా.. టాడ్ ఫిలిప్స్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉంది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. జోక్విన్ ఫీనిక్స్‌తో పాటు పాప్‌స్టార్ లేడీగాగా కనిపించి అలరించారు. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. జైల్‌లో ఉన్న జోకర్‌కి లేడిగాగా పరిచయం అవుతుంది. వీళ్ల పరిచయం ప్రేమగా ఎలా మారింది. ఆ తర్వాత ఏం జరిగింది అనే స్టోరీతో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ సంగీత నేపథ్యంలో రానున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ చిత్రం అక్టోబరు4, 2024న థియేటర్లలోకి రానుంది.



# పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం: తాప్సీ


నటి తాప్సీఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు. 'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు. అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు. వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకున్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పుర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది

# త్వరలోనే సలార్-2 షూటింగ్

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోపాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. హను రాఘవపూడితో ఓ సినిమా లైనప్‌లో ఉంది.



# స్పీడ్ పెంచిన శర్వానంద్



రెండేండ్లుగా సైలెంట్ గా ఉన్న యువ హీరో శర్వానంద్ సినిమాల వేగం పెంచారు. ఏకంగా నాలుగైదుచిత్రాలు లైన్‌లో పెట్టాడు. తాజాగా అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. చివరగా 2022లో ఒకే ఒక జీవితం సినిమాలో కనిపించిన ఆయన ఇప్పటివరకు మరే సినిమాలోనూ కనిపించలేదు. ఈ చిత్రం తర్వాత పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడైన శర్వా తాజాగా తండ్రిగా ప్రమోషన్ కూడా పొందిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మనమే అనే చిత్రం షూటింగ్ లో శర్వా బిజీగా ఉండగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాట మంచి వ్యూస్ దక్కించుకుంది. తాజాగా తన జన్మదినం సందర్భంగా , 37 మరో రెండు చిత్రాలను ప్రకటించారు. ఇప్పుడు అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రాన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గతంలో రానాతో ఘాజీ , వరుణ్ తేజ్‌తో అంతరిక్షం , విద్యుత్ జమ్వాల్ అనే బాలీవుడ్ చిత్రం రూపొందించిన యువ దర్శకుడు సంకల్ప్ రెడ్డి తాజాగా చాలా గ్యాప్ తర్వాత మరో సినిమా రూపొందించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.సంకల్ప్ చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఓకే చెప్పాడని ..ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెకక్కున్నట్లు, ఈ యేడాది చివరలో సెట్స్ పైకి రానునన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com